## ముగ్గురు కమిషనర్లు బదిలీ

బడంగ్‌పేట, ఫిబ్రవరి 14: మీర్‌పేట, బడంగ్‌పేట, జల్‌పల్లి కమిషనర్లను బదిలీ చేశారు. బడంగ్‌పేట కమిషనర్‌గా పనిచేసిన సుమన్ రావును శంషాబాద్‌కు, మీర్‌పేటలో పనిచేసిన కమిషనర్ వాణిరెడ్డిని తుర్కయంజాల్‌కు, జల్‌పల్లిలో పనిచేసిన కమిషనర్ వసంతను ఆమనగల్‌కు బదిలీ చేశారు. బడంగ్‌పేట కమిషనర్‌గా జి.రఘు బ్యాధతలు తీసుకోనున్నారు. జల్‌పల్లి కమిషనర్‌గా ముసాబ్ హీద్, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చంద్రశేఖర్ బాధ్యతలు తీసుకోనున్నారు.

## వనస్థలిపురం ఏసీపీగా కాశిరెడ్డి




వనస్థలిపురం, ఫిబ్రవరి 14: వనస్థలిపురం ఏసీపీగా కాశిరెడ్డి బదిలీపై వచ్చారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏసీపీగా పనిచేస్తున్న బీమ్‌రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ కాగా. ట్రాన్స్‌కోలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కాశిరెడ్డిని వనస్థలిపురం బదిలీ చేస్తూ రాచకొండ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## నాగోల్ సీఐగా పరశురాం బాధ్యతల స్వీకరణ



నాగోల్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ పరశురాంను మర్యాద పూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేస్తున్న తెలంగాణ ఎరుకల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ, ఎల్బీనగర్ అధ్యక్షుడు ఉంద్రాతి రవి.

– మన్సూరాబాద్, ఫిబ్రవరి 14

# భక్తిశ్రద్ధలతో వసంత పంచమి పూజలు



దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చైర్మన్ గుండ మల్లయ్య



కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయంలో నిర్వహించి వసంత పంచమి వేడుకల్లో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

ఎల్బీనగర్, ఫిబ్రవరి 14: వసంత పంచమి వేడుకల్లో భాగంగా దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులతో కలిసి సరస్వతి మాత పూజలు నిర్వహించిన అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. పూజల అనంతరం సాయిబాబా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పద్మాకర్ ఆత్రేతో పాటు సంస్థాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

**నాగోల్ డివిజన్‌లో...**

మన్సూరాబాద్ : వసంత పంచమిని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయి నగర్ కాలనీలోని శ్రీదుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని సరస్వతిదేవి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, 108 రకాల నైవేధ్యాల సమర్పణతో పాటు చిన్నారులకు ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ చైర్మన్ పోచబోయిన గణేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు బాల మురళీకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు యాదగిరి, హన్మంతరావు, రవి, రమేశ్, అశోక్, మురళి, కృష్ణమూర్తి, రమణమూర్తి, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

**హనుమాన్ ఆలయంలో..**

చంపాపేట : కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం.శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో బుధవారం వసంత పంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షరాభ్యాసం చేసిన విద్యార్థులకు నోట్ పుస్తకం, పెన్సిల్ అందజేస్తున్న గుండ మల్లయ్య



శ్రీసాయినగర్ కాలనీలోని దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని సరస్వతిదేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందాలి

- మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల



లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, ఫిబ్రవరి 14: ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. అంబర్‌పేట మండలంలోని లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను బుధవారం పాత బస్తీలోని ఫంజేషాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడ పిల్లలు ఉన్న కుటుంబాలకు షాదీ ముబారక్ పథకం ఒక వరంలాగా ఉపయోగపడుతుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొనే విధంగా ప్రజల్లో రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అంబర్‌పేట మండల రెవెన్యూ అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 14 : చికిత్స పొందుతూ మహిళ మృతిచెందిన ఘటన బుధవారం శంషాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనాథ్ కథనం ప్రకారం... మండలంలోని చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన పి.వనజ(45) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు ఉస్మానియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. పోస్టుమార్టం అనంతరం పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# దివ్యాంగుల పెండ్లిళ్లకు చేయూతనిద్దాం



దివ్యాంగ జంటను ఆశీర్వదిస్తున్న మార్కెటింగ్‌శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్, జగిని శ్రీనివాస్‌గుప్తా, తదితరులు

సైదాబాద్, ఫిబ్రవరి 14: నిరుపేదలను చేరదీసి వారికి చేయూతను అందిస్తున్న జగిని ఫర్నీచర్ నిర్వాహకులు పలువురికీ ఆదర్శంగా నిలుస్తున్నారని మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. మలక్‌పేట బధిరుల ఆశ్రమ పాఠశాల (ఫిన్ సంస్థ) ఆవరణలో బుధవారం దివ్యాంగ జంట మహాలక్ష్మి, శివకుమార్‌కు జగిని ఫర్నీచర్ నిర్వాహకులు జగిని శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఆదర్శ వివాహానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహాలు చేసుకునే దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూత అందించాలన్నారు. జగిని శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ పేద ప్రజలకు సేవా చేయాలనే సంకల్పంతో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని, హిందూ సాంప్రదాయ పద్ధతిలో వివాహాలు చేసుకొనే వారికి వేద బ్రహ్మణులతో పూస్తే మట్టెలను, పట్టు వస్త్రాలను ఉచితంగా అందించి దివ్యాంగుల జంటలకు ఆదర్శ వివాహాలను జరిపిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 40 పెండ్లిళ్లను తాము నిర్వహించామని, ఇలాంటి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం కార్పొరేటర్ రాధాధీరజ్ రెడ్డి, ఎడవెల్లి బాలరాజ్ గుప్తా, పెద్ది శ్రీనివాస్ గుప్తా, జగిని విజయ్‌గుప్తా, రమేశ్ గుప్తా, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, పద్మానారాయణ గుప్తా, ఫిన్ సంస్థ ప్రతినిధులు బాలకృష్ణారెడ్డి, సరస్వతి, తులసీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో నుంచి.. పుస్తెలతాడు అపహరణ

బడంగ్‌పేట, ఫిబ్రవరి 14: ఓ మహిళ మెడలోంచి దుండగులు బంగారు పుస్తెలతాడును అపహరించుకుపోయారు. ఈ ఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం.. గుర్రంగూడ టీచర్స్ కాలనీ నివాసి సంధ్యారాణి గుర్రంగూడ చౌరస్తాలో ఆర్టీ బస్సు దిగి, నడుచుకుంటూ ఇంటికి వెళ్తుండగా.. టీచర్ కాలనీ సమీపంలోకి రాగానే యాక్టీవా వాహనంపై వచ్చిన దొంగలు.. ఆమె మెడలో ఉన్న 3.5 తులాల బంగారు పుస్తెల తాడును లాక్కొని వెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన మూడు రోజుల కిందట జరిగింది. పోలీసులు మాత్రం ఈ ఘటన బుధవారం జరిగినట్లు ప్రకటన విడుదలజేశారు.

## జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు వినతి



జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న నాగోల్ కార్పొరేటర్ అరుణ

మన్సూరాబాద్, ఫిబ్రవరి 14: నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ బుధవారం జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్‌రాస్‌కు కార్పొరేటర్ చింతల అరుణ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చింతల అరుణ మాట్లాడుతూ.. నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో రోడ్లు, యూజీడీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అపరిష్కృతంగా ఉన్న వివిధ పనుల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్, మేయర్ గద్వాల విజయలక్ష్మికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల సురేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతతో విధులు నిర్వహించాలి : ఎంపీడీఓ



కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ సరిత

కందుకూరు, ఫిబ్రవరి 14 : పంచాయతీ కార్యదర్శులు విధులను సక్రమంగా నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత తెలిపారు. మండల పరిషత్ సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యదర్శుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ఏర్పడిందని వారి సమక్షంలో గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో కార్యదర్శుల పాత్ర కీలకంగా ఉంటుందని చెప్పారు. 35గ్రామ పంచాయతీలతో పాటు అనుబంధ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు.

కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఎల్బీనగర్ విద్యార్థుల జయభేరి



జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించిన విద్యార్థులతో మాస్టర్ రవి

ఎల్బీనగర్, ఫిబ్రవరి 14: ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 3వ ఇన్విటేషనల్ జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్‌లో ఎల్బీనగర్‌కు చెందిన విద్యార్థులు గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించారు. మాస్టర్ రవి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు బాలుర విభాగంలో సాయి నర్సింహ, బాలికల విభాగంలో చల్లా నవ్య, గ్రాండ్ చాంపియన్‌షిప్ సాధించింది. విద్యార్థులకు కప్పులతో పాటు సర్టిఫికెట్లు అందజేశారు.

## వైభవంగా త్రిశక్తి దేవస్థానం వార్షికోత్సవాలు



త్రిశక్తి దేవస్థానం వార్షికోత్సవాల్లో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి దంపతులు

వనస్థలిపురం, ఫిబ్రవరి 14: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ హరిహరపురం కాలనీలోని త్రిశక్తి దేవస్థానం వార్షికోత్సవాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు ప్రత్యేక, విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవాలను కార్పొరేటర్ ముద్దు లచ్చిరెడ్డి, కవిత దంపతులు హాజరై అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిమాన్వితమైన త్రిశక్తి దేవస్థానం మన డివిజన్‌లో ఉండటం అదృష్టమన్నారు. అమ్మవార్ల ఆశీర్వాదంతో అభివృద్ధిని సాధించుకుందన్నామన్నారు. ప్రజలంతా వారి సంస్కృతులకు అణుగునంగా ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. కార్పొరేటర్ దంపతులను దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

## సామూహిక అక్షరాభ్యాసం



శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 14: శంషాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో బుధవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సరస్వతీ పూజ నిర్వహించిన అనంతరం చిన్నారులకు దాదాపు 25 మందికి అక్షరాభ్యాసం చేయించామని పాఠశాల ప్రధానాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో చిన్నారులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**జూబ్లీహిల్స్‌లో..**

జూబ్లీహిల్స్: యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌లోని శ్రీసాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం వసంత పంచమిని పురస్కరించుకొని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. అక్షరాభ్యాస మహోత్సవంలో పాఠశాల చైర్మన్ శిరీష శంకర్ పాల్గొని సరస్వతి అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉషా మీనాక్షి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్నారులకు విటమిన్-ఏ సిరప్ వేయించాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 14: చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యానికి తప్పనిసరిగా విటమిన్–ఏ సిరప్‌ను వేయించాలని వైద్య అధికారులు తెలిపారు. బుధవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్‌లో చిన్నారులకు విటమిన్–ఏ సిరప్‌ను వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు విటమిన్–ఏ సిరప్ వేస్తున్నదన్నారు. తద్వారా చిన్నారులు ఎంతో ఉత్సాహంగా ఎదుగుతారన్నారు. పౌష్టికాహారంతో కూడిన భోజనాన్ని చిన్నారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివోఎస్.కె.గౌరీ, మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్, ఏఎన్‌ఎం ప్రేమాదేవి, ఆశ కార్యకర్తలు జి.మంగ, సునీత, లక్ష్మి, రేణుక, మణెమ్మ, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలి

- సీపీఐ రాష్ట్ర నాయకుడు ఆర్.శంకర్‌నాయక్



గుడిసెవాసుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర నాయకుడు ఆర్.శంకర్‌నాయక్

సైదాబాద్, ఫిబ్రవరి 14: సింగరేణి గుడిసె వాసలుకు ఇండ్ల పట్టాల సాధనకై శనివారం సైదాబాద్ మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని సీపీఐ రాష్ట్ర నాయకులు ఆర్.శంకర్‌నాయక్ తెలిపారు. బుధవారం సింగరేణి కాలనీలో పి.చందులాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన గుడిసెవాసుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 40 ఏండ్లుగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పేదలు ప్రభుత్వ మిగులు భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, అప్పటి నుంచి ఇండ్ల పట్టాలు ఇవ్వలేదని, అలాగే కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. బోగస్ సొసైటీ పేరుతో కొంతమంది అధికారులను, న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తున్నారని, పేద ప్రజలకు న్యాయం జరిగేంతవరకు ఉద్యమిస్తామన్నారు. సింగరేణికాలనీ గుడిసెల్లో నివసిస్తున్న పేదలందరికీ ఇండ్ల పట్టాల సాధనకై శనివారం సైదాబాద్ మండల కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, గుడిసెవాసులందరూ తమ ఇండ్ల పట్టాల సాధనకై పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుడిసెవాసుల నాయకులు చందులాల్ నాయక్, షేక్ మహమూద్, కేశవనాయక్, సద్దాం ఖాన్, విక్రమ్, వంశీ, దశరథ్ నాయక్, విజయ్, నేతాజీ, బాలూనాయక్, హన్మంత్, గణేశ్, శంకర్, చందూనాయక్, రమాదేవి, సత్తమ్మ, రమేశ్, ఇబ్బుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలి

ఉప్పల్, ఫిబ్రవరి 14: ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ అధ్యక్షుడు రాపర్తి సురేశ్‌గౌడ్ అన్నారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ ప్రతినిధుల సమావేశం జరిగింది.

# కొత్తపేటలో ముకుంద జ్యువెల్లర్స్ ఫ్యాక్టరీ ఔట్‌లెట్ ప్రారంభం



జ్యోతి వెలిగిస్తున్న సంస్థ ఎండీ నరసింహారెడ్డి, తదితరులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 14: కొత్తపేటలో ముకుంద జ్యువెల్లర్స్ మొదటి జ్యువెల్లరీ ఫ్యాక్టరీ ఔట్‌లెట్ నూతన బ్రాంచ్‌ను బుధవారం సంస్థ ఎండీ నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినియోగదారులకు పలు ఆకర్షణీయమైన ఆఫర్లను అందిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మేకింగ్ చార్జీలు లేకుండా ఎంత బంగారం కొంటే అంత వెండి ఉచితం, వీఏ 2–12 శాతం మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇటీవల కేపీహెచ్‌బీ, ఖమ్మంలో ప్రారంభించిన బ్రాంచ్‌లకు మంచిస్పందన వచ్చిందని.. ఆ స్ఫూర్తితో ఎల్బీనగర్ రోడ్‌లోని కొత్తపేటలో నూతన బ్రాంచ్‌ను ప్రారంభించామని తెలిపారు. ముకుందలో ఇస్తున్న ఆఫర్లకు వినియోగదారుల నుంచి మంచి ప్రోత్సాహం అందుతుందని.. ఆ మేరకు నగరంలో కొత్త బ్రాంచ్‌లను ప్రారంభించనున్నట్లు తెలిపారు.



ఔట్‌లెట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

# మార్కెట్ చైర్మన్ అరుణపై దాడి అమానుషం

ఆర్కేపురం, ఫిబ్రవరి 14 : అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అరుణపై రైతుల దాడి హేయమైన చర్య అని సామాజిక కార్యకర్త గుండా చంద్రశేఖర్ తీవ్రంగా ఖండిచారు. బుధవారం ఆర్కేపురంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సేవారంగంలో ఎనలేని పాత్రపోషించే ఆర్యవైశ్యులు మార్కెట్ చైర్మన్‌గా ఉండటం కొందరు జీర్ణించుకోలేక ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు.సమాజంలో అన్ని కులాలతో పాటు వైశ్యలకు కూడా రాజకీయాల్లో ఉండేందుకు హక్కు ఉందన్నారు. తూకాల్లో మోసాలు జరిగితే, గిట్టుబాటు ధర లభించకపోతే చైర్మన్‌కు, సెక్రటరీకి కానీ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి.. కానీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం సమంజసం కాదన్నారు. రైతులు ఆమెను కొట్టుకుంటూ తీసుకురావడం అమానుష చర్య అన్నారు. ఇప్పటివరకు ఎందరో అచ్చంపేట మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్‌లుగా చేసిన వారు ఉన్నారు కానీ ఏ మార్కెట్ చైర్మన్‌పై కూడా దాడి చేయలేదన్నారు. ఇలాంటి పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని.. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేయాలన్నారు.

**ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే దాడి..**

చంపాపేట : ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే మార్కెట్ కమిటీ చైర్మన్‌పై దాడి జరిగిందని ఆర్యవైశ్య సంఘం చంపాపేట డివిజన్ కమిటీ ప్రధాన కార్యదర్శి బచ్చు మహేశ్ గుప్తా తెలిపారు. ఇటీవల అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణపై రైతుల దాడి చేయడాన్ని బుధవారం ఓ ప్రకటనలో ఆయన తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి.. కారుకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**PUBLIC NOTICE**

All the General Public is hereby informed that our Client i.e., **M/s TATA CAPITAL HOUSING FINANCE LIMITED** have Sanctioned Housing Loan to **Mr. SIRAJUDDIN SARKAR, Mr. SADARUDDIN SARKAR AND Mr. SAGIRUDDIN SARKAR all are S/o Late Mr. ABDUL AZEEM SARKAR** All are R/o H No 22-4-439, Chemali Ka Mandwa, Kotla Alijah, Hyderabad have lost their Original and its Link Documents Pertaining to their Portion of H No 16-9-591 (Old No 1258/6), land admeasuring 540 sq yds, Situated at Old Malakpet, Water Tank Road, Hyderabad vide Registered Ratification Deed bearing document No. 914 of 2004 dated 01-03-2004, Registered Rectification Deed bearing document no 1542 of 2003 dated 16-05-2003 and Registered Sale Deed bearing document no 1481 of 2004 dated 20-04-2004 and Registered Sale Deed bearing document no 1824 of 1997 dated 04-07-1997.

If any body is in possession of above Registered Ratification Deed bearing document No. 914 of 2004 dated 01-03-2004, Registered Rectification Deed bearing document no 1542 of 2003 dated 16-05-2003 and Registered Sale Deed bearing document no 1481 of 2004 dated 20-04-2004 and Registered Sale Deed bearing document no 1824 of 1997 dated 04-07-1997 he/she/they may inform the same specifying the nature of his/her/their possession and interest over the same. If any person/entity/ organization have got any objection, right, title, interest or claim over the said property on basis of lost Registered Ratification Deed bearing document No. 914 of 2004 dated 01-03-2004, Registered Rectification Deed bearing document no 1542 of 2003 dated 16-05-2003 and Registered Sale Deed bearing document no 1481 of 2004 dated 20-04-2004 and Registered Sale Deed bearing document no 1824 of 1997 dated 04-07-1997. He/she/they may send his/her/their objections if any with authenticated documentary proof/evidence with in "Seven Days", from the date of publication of this notice to below mentioned address only. Any objections received there after can't be entertained and all objections/claims received thereafter are null and void and would not be binding on my client's rights & title against the said property.

**M/s RPRG LAW FIRM**
**G.PRABHAKAR REDDY**
**ADVOCATES & LEGAL CONSULTANTS**
OFFICE ADDRESS: # 6-3-662/A/B/M12, 2nd Floor, Master Sai Apartments, Sangeeth Nagar Colony, Opp: NIMS Hospital, Punjagutta, Hyderabad-500 082
E-Mail ID: rprglawfirm89@gmail.com
**Office No: 040-23312348, Mobile No. 9989645588**

**OPEN AUCTION**

By Order of the Deputy Registrar of Co-op.Societies/ OSD (CCUB) Hyd.
**THE CHARMINAR CO-OP URBAN BANK LTD, HYDERABAD**

It is hereby notified that the under mentioned immovable property attached or mortgaged in satisfaction of monies amounting of Rs. 20,81,71,207/- as on 31-12-2023.

**M/S. MAHALAKSHMI ENTERPRISES**
**Vide Loan A/c No. BL-5 Malakpet Branch E.P. No. 99/2003**
**Date of Auction 17th February 2024, at 12.30 p.m.**

Details of property, proposed for Auction: M.C.H. No. 16-11-193, Adm. 197.41 Sq.Yds (upset price: Rs. 62,92,195/-, Emd: Rs. 6,29,300/-) & 177 Sq.Yds (upset price: Rs. 57,61,350/-, Emd: Rs. 5,76,200/-) situated at Moosarambagh, Hyderabad. Belongs to Sri. N.B. Ram Swamy.

**AUCTION AT PROPERTY SITE**
**Contact Sales Officer before 2 days of Auction for Document verification & other details. B/w 11am - 5 pm. Payable by DD favouring The Charminar Co-op. Urban Bank Limited or can be paid in cash on spot**

Place: Hyderabad.
Date: 13-02-2024
Recovery Officer: 9246377288

**The Charminar Co-Op. Urban Bank Ltd,**
Admin.Office: JVL Towers, 5-9-3, 1st Floor. Opp: T.S. Assembly, Saifabad, Hyd.
Sale Officer:9700126124